సాయంకాలం 5 గంటలు అయింది.

సుజాత సాయంకాలపు వంట ముగించుకుని స్నానం చేసింది. గులాబీరంగు జార్జెట్ చీరకట్టుకుని అదేరంగు జాకెట్ వేసుకుంది. తిలకం దిద్దుకుంటూ అద్దంలో చూసుకుంది.

'అరె.... కాటుకమర్చిపోయాను.' అనుకుని కాటుక తీర్చినట్లు దిద్దుకుని మరోసారి తన ప్రతి బింబాన్ని చూసుకుంది. భగవంతుడు తనకీ అందాన్ని యిచ్చాడు. ఈ అందానికి తగ్గట్టుగా కాలేజీ చదువు కూడా పూర్తిచేస్తూన్న తనని కావాలని కరుణాకరం పెళ్లిచేసుకున్నాడు. కరుణాకరం అంటే గుమాస్తా కాదు యం యస్సీ పాసై లెక్చరర్ చేస్తూ పైసా కట్నం కోరకుండా పెళ్లికి ఒప్పుకున్న యువకుడు. అందుకే భర్త అంటే మరీమరీ యిష్టం సుజాతకి. మూడు గదుల ఇంటినీ నీట్‌గా సర్దుకుని పొదుపుగా సంసారం దిద్దుతూ ఓ బుల్లి స్వర్గాన్ని సృష్టించు కుంది సుజాత.

ఆదివారం వచ్చిందంటే చాలు సినీమాకో షికారుకో వెళ్ళటం అలవాటు అయిపోయింది యిద్దరికీ. యిలా సెలవురోజున షికారుకు వెళ్ళ కుంటే సుజాత మనసు గిలగిల్లాడుతుంది. ఈ విషయం అర్థం చేసుకున్న కరుణాకర్ భార్య మనస్సు నొప్పించడు. ఈ రోజూ సెలవు కావడం వల్ల షికారుకి రెడీ అయింది సుజాత. భర్త 'యిప్పుడే వస్తాను' అని చెప్పి వెళ్లినవాడు రెండు గంటలు గడిచినా యింకా రాలేదేమీ అని వీధిలోకి చూస్తూనే వుంది చాలాసార్లు. గోడ గడియారం లోకి చూసి మళ్లీ ప్రహరీగోడ దగ్గరికి వచ్చి గేటు తీసి పట్టుకుని నిల్చుని భర్త కోసం ఆతురతగా చూడసాగింది.

"వదినగారు ముస్తాబైనారు సినీమాకా షికారుకా!" యెదిరింటి విమలమ్మ సుజాత కట్టుకున్న చీరెని పరీక్షగా చూస్తూనే అడిగింది.

"సినీమాకి కాదు షికారుకే."

"అదృష్టవంతులు కనుక అన్నగారు వెంటేసు కుని తిప్పుతున్నారు."

విమల మాటలో కాస్త అసూయధ్వనించటం అర్థమైంది సుజాతకి.

"మీకు మాత్రం యేం తక్కువైంది? షికారు కెళ్ళలేనంత ఆర్థిక యిబ్బంది లేదుగా."

"లేదుగానీ మా ఆయనకి తీరుబడే వుండదు."

"శలవు రోజైనా యేం చేస్తున్నారు? పేకాట కెళ్ళారా?"

"అంతేగా మరి."

"వెళ్ళనీయకండి."

"అంత శక్తి నాకు లేదు వదినగారూ!"

"అదే మీరు చేస్తూన్న పొరబాటు. యేదో ఒక వుపాయం ఆలోచించి ఆయన్ని ఆ వ్యసనం నించి తప్పించాలి."

"చాలా విధాల ప్రయత్నించాను" నిర్లిప్తంగా నవ్వింది విమల.

"నేను అయితే మాత్రం మీలాంటి పరిస్థితిలో వుంటే చస్తే వూరుకోను."

"మీ అదృష్టంవల్ల కరుణాకరం అన్నగార్కి ఈ దిక్కుమాలిన పేకాట వ్యసనం లేదు. వుంటేనా మీరూ నాలానే యిలా ఉసూరుమనక తప్పేది కాదు."

"అలా అంటే నేను ఒప్పుకోను. ఒప్పుకోను గాక ఒప్పుకోను."

"ఏం చేస్తారు?"

"ఆ ఆటకోసం చేరిన అందరికీ యేదో ఒక విధాన బుద్ధి చెప్పేదాన్ని. నా మొగుడి కాళ్ళూ చేతులూ కట్టి పడేసేదాన్ని."

విమల నవ్వింది. అ నవ్వులో యెంతో విషాదం వున్నట్లు అన్పించింది సుజాతకి.

"అరుగో కరుణాకరం అన్నగారు మరెవరినో వెంట తీసుకుని వస్తూన్నారు. నే వెడతాను" విమల వెళ్ళిపోయింది. సుజాత తల తిప్పి చూసింది.

నల్లగా సన్నగా పొడుగ్గా వున్న పాతికేళ్ళ కుర్రాడు భర్త వెంట వస్తున్నాడు. అతను గళ్ళ పాంటూ తెల్ల షర్టూ వేసుకున్నాడు. చేతిలో ఓ సంచీ. అచ్చంగా పల్లెటూరి రైతు అన్పిస్తూన్న అతని భుజంమీద చెయ్యి వేసి హుషారుగా కబుర్లు చెప్తూ వచ్చాడు. వాకిలి దగ్గరే కన్పించిన భార్యని చూసి ఆగాడు.

"సుజా! యితను చిరంజీవి అని నాకు ప్రియాతి ప్రియమైన మిత్రుడు. అనుకోకుండా ఓ స్నేహితుడిని బస్ యెక్కించడానికి స్టాండ్‌కి వెడితే అక్కడ కన్పించాడు అయిదు సంవత్సరాల తర్వాత."

సుజాత నమస్కారం చేసింది. చిరంజీవి సిగ్గు పడిపోయాడు. అయినా తనూ 'నమస్కారం' అన్నాడు యెలాగో.

సుజాత లోపలికి నడిచింది. కరుణాకర్ చిరంజీవి లోపలికి వచ్చారు. చిరంజీవి చేతిలోని సంచీని తీసుకుని పక్కన పెట్టి "కూర్చో చిరంజీవీ మంచి నీళ్ళు కావాలా" అంటూ లోపలికి వచ్చాడు. నీళ్ళు అందిస్తూ కళ్ళతోనే ప్రశ్నించింది సుజాత "మన షికారు విషయం యేమిటి!" అన్నట్లుగా.

కరుణాకర్ గమనించకుండా గ్లాసు అందుకుని ముందు గదిలోకి వెళ్ళాడు. స్నేహితుల కబుర్లు సాగిపోతున్నాయి.

"చిరంజీవీ! నువ్వు యేమాత్రం మారలేదోయ్! మరి నేను?"

"చాలా మారారు."

"ఔనా! యేమిటో చెప్పు?"

"లావు అయ్యారు ముఖంలో ఓ కొత్త అందం వచ్చింది. నిజంగా నేను మిమ్మల్ని ముందు



చూసినా గుర్తించలేదు. ఆనాటి పోలికలున్న మరో అబ్బాయి అయివుండాలి అనుకుంటూ చూస్తున్నాను. మీరే నన్ను గుర్తించారు.''

" నేను గుర్తించకపోతే పల్కరించకుండా వెళ్ళిపోయేవాడివి కదూ !''

" ఈ వూరు వచ్చి మిమ్మల్ని చూడకుండా వెళ్ళాలని లేదు. కానీ మీ అడ్రెస్ పోయింది. యెలా వెతకను యెక్కడని వెతకను? మీ కొత్త అడ్రెస్ నాకు కంఠోపాఠం కాలేదు. యిదీ కారణం.''

" వూ....బాగుంది. సరే వస్తానుండు '' కరుణాకర్ లోపలికి వచ్చాడు.

" సుజా టిఫెన్ మా యిద్దరికీ పెట్టు. టీ కూడా చెయ్యి. సరేనా'' బట్టలు మార్చుకుని లుంగీ కట్టుకుంటూ అన్నాడు. సుజాతకి వళ్ళు మండింది.

" మన షికారు....''

" ఈ రోజుకి లేదు.''

సుజాత చిటపటలాడిపోతూ టిఫిను రెండు ప్లేట్లలోనూ తెచ్చియిచ్చింది.

" చూడూ చిరంజీవి భోజనానికి వుంటాడు '' ప్లేట్లు అందుకుని ముందు గదిలోకి నడిచాడు.

ఈ చుంచు ముఖం చిరంజీవి యెవరు! యెలాంటి స్నేహితుడు! యెప్పుడూ చూడలేదే! యెక్కడికైనా వెళ్ళాలని ప్రోగ్రాం వేస్తే యెంత ముఖ్య స్నేహితులు వచ్చినా నిర్మొహమాటంగా చెప్పి పంపే భర్త యివాళ ఈ పల్లెటూరి బైతుకింత ప్రాధాన్యం యివ్వటం ఒకవైపు ఆశ్చర్యాన్నీ మరోవైపు అసహనాన్ని కలిగిస్తోంది సుజాతకి. మనస్సంతా చికాకు చికాకుగా వుంది. దాన్ని

# బంగారు మనసు



గోవిందరాజు సీతాదేవి

అణుచుకుంటూ టీ చేసి తెచ్చి యిచ్చింది.

"కరుణాకర్‌గారూ! చాలా రోజుల తర్వాత చూశాను మిమ్మల్నీ మీ శ్రీమతినీ. చాలా ఆనందంగా వుంది. మరి నే వెళ్ళి వస్తాను. యింకో గంటలో మా వూరికి బస్ వుంది."

"యిప్పుడు వచ్చి అప్పుడే వెళ్ళటమా! వీల్లేదు. నువ్వు నా పెళ్ళికి కూడా రాలేదు. మా ఇంట్లో ఒక వారం అన్నా వుండాలి."

"అమ్మో వారం రోజులే! అక్కడ పొలం పనులో."

"అవెప్పుడూ వుండేవేగా! అది వదిలెయ్యి కానీ మీ నాన్న పోయిన తర్వాత చాలా యిబ్బందుల్లో యిరుక్కున్నావుట కదూ!"

"ఔను! మెల్లగా యెలాగో సర్దుకోగలిగాను."

"డబ్బుకి అవసరం వుంటే నాకు రాయకూడదూ?"

చిరంజీవి చిరునవ్వు నవ్వాడు. అంత అవుసరం రాలేదులెండి అన్నట్లు చూశాడు.

"చిరంజీవీ యింకా పెళ్ళి చేసుకోలేదేం?"

"చేసుకోవాలనే వుంది కానీ...."

"కానీ....అంటే నీకు నచ్చిన పిల్ల దొరకలేదా!"

"కాదు. కాకి రంగులో వున్న నేను యే ఆడపిల్లకీ నచ్చటం లేదు."

"నీ రూపాన్ని కాదు నీ బంగారు మనసుని చూడమని ఆ ఆడపిల్లకి చెప్పనా!" చిరంజీవి పకపకా నవ్వాడు.

"నువ్వూ మారలేదు. నీ చల్లటి నవ్వూ మారలేదు చిరంజీవీ! గడిచిపోయిన మన పరిచయం నీ ఆత్మీయమైన పరిచర్య....నేను యెప్పుడూ మర్చిపోలేను. మనస్సులో మెదులుతూనే వుంటుంది."

చిరంజీవి చిన్నగా నవ్వాడు.

"కబుర్లు చెప్పు."

"మీరు చెప్పండి."

"నేను నువ్వు అనేంత చనువు తీసుకున్నా నువ్వు మాత్రం నన్ను 'మీరు' అనే అంటావు యెందుకని?"

"అలవాటు అంతే. కరుణాకర్‌గారూ అలా బైటకిపోయి వద్దాం రండి" అంటూ లేచాడు. కరుణాకరే సుజాతకి చెప్పి బైటకి నడిచాడు.

సుజాతకి దుఃఖం ముంచుకొచ్చింది. దిండులో ముఖం దాచుకుని పడుకుంది. వాకిలి తలుపు తోసుకుని విమల లోపలికి వచ్చింది.

"వదినగారూ షికారుకి వెళ్ళలేదూ!"

సుజాతకి జవాబివ్వాలని అన్పించలేదు. అయినా విమల నిలబడేవుంది. "ఎవరో చుట్టాలు వచ్చినట్లున్నారు."

"వూ"

"మీ తరుఫా! ఆయనగారి తరుఫా?"

"ఇద్దరి తరుపూ కాదు."

"మరి?"

"దేవుడి తరుపు" విసుగ్గా అంది సుజాత.

స్తూనే వున్నాడు. కరుణాకర్ మాటల్లో పెట్టి 'వారం రోజులు వుంటాను మీ ఇంట్లో' అని మాట తీసుకున్నాడు చిరంజీవి దగ్గర.

కరుణాకర్ కబుర్లు చెప్తూనే భార్యని కేక పెడుతున్నాడు.

"సుజా అప్పడాలు సుజా పెరుగు! చిరంజీవికి మన ఆవకాయ అంటే యిష్టం తీసుకువచ్చి వెయ్యి."

సుజాత ప్రతిసారీ కావాలని ఆలశ్యం చేస్తూ కోపాన్ని ప్రదర్శిస్తోంది.

"సుజా! యేం చేస్తూన్నావ్!" అన్న కేకకి 'వస్తున్నా' అని జవాబు యిస్తోంది.



బేబి మాధవి

నాగపూర్ ధన్వటే రంగ మందిరంలో ఇటీవల రంగ ప్రవేశం చేసిన బేబి మాధవి తన నాట్య కౌశలంతో ప్రేక్షకులను సమ్మోహితులను చేసింది. అంతకుముందు నాగపూర్ జేసీస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన నాట్య పోటీలలో పాల్గొన్న మాధవి ప్రథమ బహుమతి పొందింది. అఖిల భారత తంతి తపాలాశాఖ క్రొత్త ఢిల్లీలో జరిపిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యంలో ద్వితీయ బహుమతి అందుకున్నది. మాధవి తన ఐదవ ఏట నుంచే ప్రముఖ నాట్యకారిణి మీరా చంద్రశేఖరన్ వద్ద నాట్యం నేర్చుకోవడం ప్రారంభించింది. ప్రస్తుతం కూచిపూడి నాట్యం కూడా నేర్చుకుంటోంది. బేబి మాధవి తండ్రి శ్రీ విజయ భాస్కరరావు నాగపూర్ టెలిఫోన్స్‌లో డిస్ట్రిక్ట్ మేనేజర్‌గా వుంటున్నారు.

విమల కాస్త గాభరాపడింది.

"చికాకుగా వున్నారెందుకో మరోసారి వస్తా" అంటూ పంచదారకోసం తెచ్చిన గ్లాసుని అలానే పట్టుకుని వెళ్ళిపోయింది. సుజాత కోపంతో అలానే పడుకుంది. యెనిమిది గంటల తర్వాత కరుణాకర్ చిరంజీవీ వచ్చారు.

"సుజా! మా యిద్దరికీ వడ్డించెయ్యి" అన్నాడు.

"అతనికి ఒక్కడికీ ముందు గదిలో వడ్డిస్తాను. తర్వాత మనిద్దరం తిందాం."

"వీల్లేదు."

సుజాతకి మళ్ళా కోపం వచ్చింది. ఆ కోపం వడ్డనలో తెల్సిపోతూనేవుంది. చిరంజీవి కరుణాకర్‌తో మాట్లాడుతూనేవున్నా సుజాతని గమని

భోజనాలు అయిపోయాయి. రాత్రి పదకొండు గంటల వరకూ మిత్రుడితో కబుర్లు చెప్పి చెప్పి లేచాడు కరుణాకర్.

"రేపు నేను శలవు పెడతాను. హైదరాబాద్ అంతా చూపిస్తాను సరేనా."

"అలాగే" అని కళ్ళు మూసుకున్నాడు చిరంజీవి. కరుణాకర్ లోపలికి వచ్చాడు. సుజాత గయ్యిమంది.

"అతను.... కాకిలాంటి అతను — మీకెలా స్నేహితుడో నాకర్థం కావటంలేదు."

"సుజా!"

"అరవకండి. అరిచినా నేను భయపడను. కానీ పనివాడికంటే కూడా కనాకష్టంగా కన్పిస్తూన్న అతన్ని తీసుకు వచ్చి మనింట్లో యిన్ని మర్యాదలు

చేయటమా! నే సహించలేను.''

"సుజా! అతను నాకు అత్యంత ఆప్తుడు.''

"యేమిటా ఆత్మీయత! అదెలాంటిదైనా నాకనవసరం. అతనికి మన బెడ్ షీట్ యిచ్చారు. నా దిండు యిచ్చారు. ఛీ....ఛీ నా కసహ్యం పుడుతోంది....''

"సుజా! నువ్వు యెన్నో ఖర్చులు చేస్తూంటావుగానీ యింటికి వచ్చిన గెస్టుల కోసం రెండు బెడ్ షీట్లని కొనమని నేనెన్నిసార్లు చెప్పినా విన్నావా! అతనికిచ్చినవి యిస్త్రీకి వేద్దాం. నువ్వు అరవకు" కరుణాకర్ నెమ్మదిగా నచ్చ చెప్పేందుకు ప్రయత్నించినకొద్దీ సుజాత రెచ్చిపోసాగింది.

"ఇస్త్రీకి వేస్తారట. ఇస్త్రీకి ...దాన్ని ఇస్త్రీకి వెయ్యను. నిప్పుపుల్ల గీసి వెలిగించేస్తాను. నాకతన్ని చూస్తూంటే వాంతొస్తోంది'' అసహ్యంగా చూసింది సుజాత.

కరుణాకర్ చెంప ఛెళ్మనిపించాడు. సుజాత స్థాణువులా నిల్చిపోయింది. కాపురానికి వచ్చిన రెండు సంవత్సరాల్లో యిలా యెప్పుడూ జరగలేదు. ఈ యింటికి యెందరో చుట్టాలూ స్నేహితులూ వచ్చారు. వెళ్ళారు. కానీ ఈ చిరంజీవి యెలాంటి ఆప్తుడో కానీ విచిత్రంగా అన్పిస్తోంది. భర్త ప్రవర్తనకి ముందు కోపం, తర్వాత ఏడుపూ వచ్చేసింది. తర్వాత పౌరుషం ముంచుకొచ్చింది. ఎర్రగా కందిన చెంప పట్టుకుని భర్త ముఖంలోకి నిర్లక్ష్యంగా చూస్తూ అంది. "మీరు....మీరు నన్ను...." మిగతా మాటలు రాలేదు.

కరుణాకర్‌లో ఆవేశం ఆవిరిలా యెగిరిపోయింది.

"సుజా! నేను చెప్పేది కాస్త విను.. ప్లీజ్ విను'' బ్రతిమాలాడసాగాడు.

"వినను. చస్తే వినను.''

"విని తీరాలి. నాకీ చిరంజీవి అంటే అసలింత ఆత్మీయత యెలా కలిగిందో చెప్తాను విను. విన్న తర్వాత నీ యిష్టం వచ్చినట్లు మాట్లాడు. చూడూ....''

వినకుండా నిర్లక్ష్యంగా పోబోయిన సుజాతని రెక్క పట్టుకుని గుంజి మంచం మీద కూలేసి పక్కన కూర్చుని చెప్పసాగాడు.

"సుజా! అవి నేను యూనివర్శిటీలో చదువుకునే రోజులు. నేనూ నా ప్రాణస్నేహితుడు అనబడే మూర్తీ కల్సి ఒక రూం తీసుకుని వున్నాం.



### లలితా సాగరి

విజయవాడ మాంటిస్సోరి హైస్కూల్‌లో చదువుతున్నప్పుడే కుమారి ఉప్పలూరి వెంకట లలితా సాగరి అనేక గాన కచేరీలలో పాల్గొని శ్రోతల మన్ననలతోపాటు పలు బహుమతులు కూడా గెలుచుకుంది. అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా విజయవాడ లయన్స్ క్లబ్ నిర్వహించిన పాటల పోటీలో హిందూస్థానీ గాత్రంలో లలితా సాగరి మొదటి బహుమతిని అందుకున్నది. 1976, 77 సంవత్సరాలలో వరుసగా స్థానిక సినీగాయకుల సంఘం వారి బంగారు పతకాన్ని పొందింది. అంతర్ కళాశాలల పోటీలో రెండుసార్లు మాంటిస్సోరి కళాశాల తరఫున రోలింగ్ షీల్డ్ గెల్చుకున్నది.

సంగీత దర్శకుడు ప్రేమ్‌జీ సంగీత నిర్వహణలో లలితా సాగరి 'రారాజు భక్తిగీతాలు' గానం చేసింది. విజయవాడ ఆకాశవాణి శ్రోతలకు ఆమె కంఠం సుపరిచితమే! సినీ ప్రముఖులు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పెండ్యాల నాగేశ్వరరావు, తాతినేని చలపతిరావు, జ్వాలాది వంటి వారి ప్రశంసలందుకున్న లలితా సాగరి ప్రస్తుతం విజయవాడ ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో డిప్లొమాకై కృషి చేస్తున్నది. ''సినీగాయనిగా పేరు పొందాలన్నది నా అభిలాష'' అన్నది కుమారి లలితా సాగరి. —మల్లిడి కనకరత్నం

మూర్తి పేదవాడు. అతనికి నేనెన్ని విధాలో సాయపడుతూ వుండేవాడిని. అతనూ నేనంటే యిష్టంగా వున్నట్టే వుండేవాడు. మా పక్క రూములో ఈ చిరంజీవి వచ్చి చేరాడు. తండ్రికి జబ్బుచేసి అది యెక్కడా నయం కాక సిటీకి తీసుకు వచ్చి గాంధీ హాస్టల్‌లో చేర్పించాడు. రూములో వంటచేసి తను తిని తండ్రికి తీసుకువెళ్ళేవాడు. పక్క రూమే కనుక అప్పుడప్పుడూ మాతో కబుర్లు చెప్తూండేవాడు. ఆ కబుర్లలో తండ్రి అనారోగ్యం గురించీ తమ కుటుంబాన్ని గురించీ కూడా చెప్తూండేవాడు. అతనిది చాలా సామాన్య స్థితి అని చెప్పక్కరలేదు. ఒకసారి యేమైందంటే!'' అంటూ కరుణాకర్ క్షణం ఆగి సుజాత ముఖంలోకి చూశాడు. తను చెప్తున్నది అసలు వింటున్నదా లేదా అని. సుజాత అయిష్టంగా వుండిపోయిందని తెల్సి మళ్ళీ చెప్పసాగాడు.

"సుజా! యిప్పుడు చెప్పేది అయినా సరిగ్గా విను. చూడూ-ఒక రోజు యేమైందంటే నాకు హఠాత్తుగా సుస్తీ చేసింది. అసలే రాత్రి సమయం. నాకేమో వాంతులూ విరేచనాలూ కాసాగాయి. ఏవేవో మందులు మింగాను. అయినా తగ్గలేదు. కొంత సేపు నేనుగా బాత్‌రూమ్‌లోకి వెళ్ళగలిగాను. కాని రాను రానూ అవి రెండూ ఎక్కువ కాసాగాయి. బాత్‌రూమ్‌లోకి వెళ్ళగల శక్తీలేదు. సమయమూ లేకుండా పోయింది. మూర్తి మొదట కాస్సేపు వున్నాడు. కానీ నాకు కలరా తగిలిందేమో అనే భయం ఏర్పడింది. అది అంటురోగం కూడానన్న భయంతో నన్నాస్థితిలో వంటరిగా వదిలి పారిపోయాడు. చుట్టుపక్కల యెవ్వరూ లేరు. వున్న స్నేహితుడలా వదిలి వెళ్ళటంతో నాకెంతో దుఃఖం ముంచుకు వచ్చింది. రూమంతా ఖరాబైపోయింది. ఎవ్వరూలేని యేకాకిలాంటి స్థితి. దూరంగా స్వంత వూరిలో వున్న అమ్మ యిప్పుడెలా రాగలదు? ఆమెకి నేనిలాంటి స్థితిలో వున్నానని యెలా తెలుస్తుంది! అది భయంకరమైన స్థితి. ఆ స్థితి అనుభవించిన వాళ్ళకే అర్థం అవుతుంది. అలాంటి స్థితిలో నేను గిలగిలా కొట్టుకుంటూండగా ఈ చిరంజీవి హాస్టల్ నుంచి అల్సిపోయి రూముకి వచ్చాడు. తాళం తీసుకుని లోపలికి పోబోతూ మా రూము తెరిచి వుండటం చూసి అలవాటుగా పల్కరించాడు. నేను జవాబు ఇచ్చే స్థితిలో లేను అప్పటికే. అతను మరోసారి పిల్చి గదిలోకి తొంగి చూశాడు. నన్ను ఆ స్థితిలో చూసి క్షణం ఖంగారు పడిపోయాడు. దగ్గరగా వచ్చి పల్కరించి అడిగాడు. "యేమిటిదంతా? యేమైంది? ఎప్పటినించీ ఇలా వున్నారు'' నాకు స్పృహ తప్పేలా వున్నా యెలాగో శక్తి కూడా తీసుకుని చెప్పాను నా స్థితిని.

అంతే! చిరంజీవి పాంటు పైకి మడిచాడు. షర్టు విప్పేసి ముందు నా బట్టలు మార్పించేశాడు. గదిని శుభ్రం చేశాడు. అంతవరకే నాకు తెల్సు. తర్వాత యేమైందో నాకు తెలియదు. తెల్లవారి పది

గంటల సమయంలో నాకు వళ్ళు తెలిసింది. చిరంజీవి నా దగ్గరే కూర్చుని వున్నాడు. అతని ముఖంలో యెంతో అలసట కన్పించింది. రాత్రి అంతా నన్ను చూసుకుంటూ నిద్రపోలేదు కాబోలు కళ్ళు యెర్రగా వున్నాయి. నేను కళ్ళు తెరిచిన తర్వాత "అమ్మయ్య కరుణాకర్‌గారూ—మీకు పెద్ద గండం గడిచింది. మీ తల్లి కడుపు చలవ వల్ల ఆ దేవుడు రక్షించాడు. రాత్రి యెందరు డాక్టర్ల యిళ్ళకి వెళ్ళి తలుపులు బాదినా ఒక్కడూ తలుపు తెరవలేదు. ఆఖరికి ఓ ముసలాయన పాపం మీ పరిస్థితి చెప్పి తప్పక రావాలని ప్రాధేయపడితే వచ్చి చూసి మందిచ్చాడు. 'కలరా లక్షణాలు లేవు. మరేం పర్వాలేదు. హాస్పటల్లో చేర్చవల్సిన అవసరం లేదు' అన్న తర్వాత నాకు ధైర్యం వచ్చింది." అంటూ నా చేతిని తన చేతిలోకి తీసుకుని ఆత్మీయంగా నొక్కుతూ కబుర్లు చెప్తూన్న అతను నా కళ్ళకి దేవుడిలా కన్పించాడు. రాత్రి ఒంటరిగా నేను అనుభవించిన భయంకరమైన క్షణాలు గుర్తుకి రాసాగాయి. ఈ చిరంజీవే లేకుంటే? వున్నా యితనూ ఆ మూర్తిలా నన్ను వదిలి పారిపోతే! ఈసరికి పరలోకంలోకి వెళ్ళిపోయి వుండేవాడిని. నా సహాయాన్ని యెంతో పొందిన మూర్తి కష్ట సమయంలో వదిలి పారిపోయిన స్వార్థపరుడు. కానీ కేవలం ముఖపరిచయమే వున్నా సాటివాడు కష్టంలో వున్నాడే యిలాంటప్పుడు ఆదుకోవాలే అన్న బంగారు మనసున్న చిరంజీవి అప్పటినించీ నాకు అత్యంత ఆత్మీయుడైనాడు. సుజా యిప్పుడు చెప్పు. చిరంజీవి రూపాన్ని చూడాలా? మనసుని చూడాలా!"

సుజాత కళ్ళింతింత చేసుకుని చూస్తూ భర్త చేతిని గట్టిగా పట్టుకుంది. "అయ్యో మీకు.... మీకు అంత అపాయం తప్పిందా! యీ చిరంజీవి మీకంత సాయపడ్డాడా! ఆ తర్వాత ఏం జరిగింది?" ఆతురతగా అడిగింది.

"తర్వాత నేను మెల్లగా కోలుకోగలిగాను. కానీ హాస్పటల్లో వున్న చిరంజీవి తండ్రి స్వర్గస్థుడైనాడు. అతను వాళ్ళ వూరు వెళ్ళిపోయాడు. నేను అతని అడ్రస్ తీసుకుని వుత్తరాలు రాస్తూండేవాడిని. అతనూ జవాబులు రాస్తూండేవాడు. మన పెళ్ళికి తప్పక రమ్మని రాశాను. కాలం పనులలో వీలు లేక రాలేదని రాశాడు. ఆ తర్వాత నీ ప్రేమలోపడి నేనే వుత్తరాలు రాయటానికి అశ్రద్ధ చేస్తూ వచ్చాను. అతనూ ఆపేశాడు. అయినా చిరంజీవి జ్ఞాపకం నా హృదయంలో యెప్పుడూ చెరగదు. నే బ్రతికున్నంత వరకూ అది అలా వుండి తీరుతుంది. యిప్పుడు చెప్పు. చిరంజీవి మనకి ముఖ్యుడు అవునా కాదా!"

సుజాత తల ఒంచుకుని నేల చూపులు చూస్తూ వుండిపోయింది.

పల్లెటూరి బైతులా కన్పిస్తూన్న ఆ కుర్రాడి మనస్సు యెంత మంచిది! యివాళలా కాక రేపటి నించీ చాలా మర్యాద చేయాలి అనుకుంది. తన అభిప్రాయం భర్తకి చెప్పింది. కరుణాకర్ అమ్మయ్య అనుకుని తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు. నిశ్చింతగా నిద్రపోయాడు. తెల్లవారింది. కరుణాకర్ సుజాతని త్వరగా కాఫీ కలపమని 'చిరంజీవీ నిద్రలేవావా' అంటూ ముందు గదిలోకి వచ్చాడు. రూములో చిరంజీవి లేడు. పక్క పరిచిన దుప్పటీ మడతపెట్టి కుర్చీలో పెట్టి వుంది. దుప్పటీ కింద చిన్న చీటీ పెట్టి వుంది. కరుణాకర్ తెల్లబోతూ కాయితం మడత విప్పి చదువుకోసాగాడు.

కరుణాకర్‌గారూ—

మీ దాంపత్యాన్ని చూసి చాలా సంతోషించాను. చెల్లెమ్మకి నా ఆశీస్సులు చెప్పండి. ఆమెకిగాను యివ్వాలని తెచ్చిన పూవులూ పళ్ళూ నేనే స్వయంగా యివ్వాలనుకున్నాను. అవకాశం లేకపోయింది. బుట్టలో పెట్టి ఉంచాను యివ్వండి. జీవితంలో యెన్నెన్నో సంఘటనలు జరుగుతూంటాయి. ఇలాంటప్పుడు యెవరెవరో దగ్గరౌతుంటారు. మళ్ళీ దూరం అవుతుంటారు. ఇది సహజం. అయితే ఆ క్షణంలోని ఆత్మీయతే శాశ్వతంగా వుండాలనుకోవటం వెర్రి భ్రమ అని యిప్పుడు తెల్సింది నాకు. అప్పటి మీరు ఒంటరివారు. ఇప్పుడు మీకో తోడు వున్నారు. పెళ్ళికాక ముందు మీకు కొంత జీవితం వుందనీ అప్పట్లో కొందరు ముఖ్యులనీ వాళ్లు ఈ ఇంటికి వస్తే మీరింత ఆదరణ చూపాలనీ ఆమెకి యేం తెలుస్తుంది చెప్పండి. మీరీ విషయంలో తొందరపడ్డారు. నాకది బాధ కల్గించింది. మీ శ్రీమతికి నావల్ల బాధకల్గింది. అయినా నేనేం చేయలేకపోయాను. ఈ విషయం వదిలేస్తానింక. మీరంటే అభిమానం అణుమాత్రమూ పోదు. ఈ వూరు వస్తే ఓసారైనా మిమ్మల్ని చూడకుండా వెళ్ళను, వెళ్ళలేను. అని మాట యిస్తున్నాను. ఇంక నేను శలవు తీసుకుంటున్నాను. నేనిలా చేసినందుకు మీరు బాధపడకూడదు. మీరు బాధపడితే నాకు బాధ కల్గుతుంది. మరి వెళ్ళిరానా ...

శలవు
చిరంజీవి

ఉత్తరం చదువుతూన్న కరుణాకరం కళ్లనుంచి అప్రయత్నంగా రెండు కన్నీటి బిందువులు జారాయి. సుజాత స్థాణువులా చూస్తూ నిల్చింది — చిరంజీవి తెచ్చిన పళ్ళబుట్టనీ పూలదండనీ. □



బేబి గాయత్రి

తన గాన మాధుర్యంతో శ్రోతలని ఆకట్టుకుంటోంది ఆ చిన్నారి. ఆమె పాటకి పరవశలవుతూ తన్మయంతో తలలు వూపుతున్నారు అక్కడివారందరూ. వారామెని చూస్తున్నారు. పాట వింటున్నారు; మెచ్చుకుంటున్నారు. ఆమె పాడుతోంది. వారి ప్రశంసలు అందుకుంటోంది. కాని వారిని పూర్తిగా చూడలేకపోతోంది. సృష్టిలో ఏర్పడిన దృష్టిలోపం అందుకు కారణం. ఆమె సరిగ్గా చూడలేదు అన్నది చేదునిజం. అయితే ఆ నిజం వెనుక బాధపడుతూ కూర్చోలేదు పన్నెండేళ్ల గాయత్రి గురునాథన్. తల్లి ఇచ్చిన ప్రోత్సాహంతో, స్వయంకృషితో తన అంతర్ దృష్టిని గానం మీదకి మరల్చింది. వేడది గంధర్వ గానమే అయింది.

గాయత్రి తల్లి కీ.శే. ఎస్. వి. సుబ్బలక్ష్మి, తండ్రి గురునాథన్. వీరికి గాయత్రి ఏకైక పుత్రిక. శ్రీమతి సుబ్బలక్ష్మి గొప్ప సంగీత విద్వాంసురాలు. ఆమె శిష్యులకు గానంలో శిక్షణ యిచ్చే సమయంలో అక్కడే కూర్చుని వింటూ గాయత్రి కర్ణాటక సంగీతంలోని ప్రాథమిక సూత్రాలను ఆకళింపు చేసుకుంది. తల్లి మరణం తర్వాత శ్రీ చిలుకూరి రామభద్రశాస్త్రి వద్ద సంగీతంలో శిక్షణపొందింది. ప్రస్తుతం శ్రీ సోమేశ్వరరావు వద్ద సంగీత విద్యాభ్యాసం చేస్తున్నది. ఆంధ్రదేశంలో పలు ప్రాంతాలలో కచేరీలు గావించి పలువురి మన్ననలు పొందింది. గాయత్రికి పుట్టుకతో ఏర్పడిన ఇబ్బందుల వల్ల కలిగిన దృష్టిలోపం కొద్ది సంవత్సరాల తర్వాత శస్త్రచికిత్స వల్ల పోయి దృష్టి పొందగలదని వైద్య నిపుణులు అభిప్రాయాన్ని వెలిబుచ్చడం సంతోషకరమైన విషయం.

—రాజేశ్వరి మల్లికార్జునరావు